

హైదరాబాద్ వార్త

# అనుక్షణం.. పోలీసులు అప్రమత్తం

**- చెక్ రోల్ కాల్‌తో సమాయత్తం**
**- ఠాణాలకు 8 కిలోమీటర్లలోపే నివాసం**



చెక్ రోల్ కాల్‌కు హాజరైన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న డీసీపీ రమణారెడ్డి.

**జూబ్లీహిల్స్, ఎప్రిల్ 11, ప్రభాతవార్తః**
పోలిసింగ్ ఎప్పటికప్పుడు మారుతుంది. నగర బాస్‌లు తమదైన ముద్రను వేసుకొనేందుకు కొత్త విధానాలను తెర మీదకు తీసుకొస్తుంటారు. అదే తరహాలో ఇప్పుడు నగర పోలీసులు అనుక్షణం అప్రమత్తంగా ఉండేందుకు మరో అడుగు ముందుకేశారు. ఇందులో భాగంగానే ఇప్పటికే పోలీసు అధికారులు, సిబ్బంది తాము పనిచేసే ఠాణాలకు 8 కిలోమీటర్లలోపు ఉండాలని స్టేషన్ హౌజ్ అధికారులు ఇప్పటికే తమ ఠాణాలలోని సిబ్బందికి నోటీసులు జారి చేశారు. మరోవైపు జూబ్లీహిల్స్ జోన్‌లో ప్రయోగాత్మకంగా 'చెక్ రోల్ కాల్' పేరుతో సరికొత్త ప్రయోగానికి తెరతీశారు.

**సమస్యకు 'చెక్' పెట్టేలా..**
ఇటీవల నగరంలో జరిగిన ఒక సంఘటన నేపథ్యంలో అనుకున్న సమయంలో పోలీసులు చేరుకున్నప్పటికి అవసరానికి తగ్గట్టుగా పోలీసుల సంఖ్య లేకుండా పోయింది. ఈ క్రమంలోనే నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆధ్వర్యంలో చెక్ రోల్ కాల్ పేరుతో సరికొత్త విధానానికి తెర తీశారు. ఈ విధానం ద్వారా జోన్ పరిధిలోని పోలీసులంతా సూచించన సయమానికి విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇదే తరహాలో శుక్రవారం రాత్రి 10.30 గంటలకు జూబ్లీహిల్స్ జోన్ పరిధిలోని పోలీసులకు అందరికి అలెర్ట్ సమాచారం అందింది. 11.30 గంటలకు తాము సూచించే ప్రాంతంలో ప్రతి ఒక్క పోలీసు అధికారి హాజరుకావాలని దీని సారాంశం. అంతే.. 11.30 గంటలకు జూబ్లీహిల్స్ జోన్‌లోని పోలీసు అధికారులు, సిబ్బంది మొత్తం యూసుఫ్‌గూడ పోలీసు బెటాలియన్‌లో ప్రత్యక్షమయ్యారు. అక్కడికి చేరుకున్న జూబ్లీహిల్స్ జోన్ డీసీపీ ఎ. రమణారెడ్డి హాజరైన పోలీసుల వివరాలు సేకరించారు. వారికి దిశానిర్దేశం చేశారు.

**8 కిలోమీటర్లలోపే..**
పోలీసు అధికారులు, సిబ్బంది తాము పనిచేసే ప్రాంతం నుంచి 8 కిలోమీటర్లలోపు నివాసం ఉండాల్సిన అవసరం ఉందని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలి కాలంలో నగరంలోని అన్ని ఠాణాల పరిధిలో ఉన్న స్టేషన్ హౌజ్ అధికారులు తమ కింది స్థాయి సిబ్బందికి అందరికి నోటీసులు జారీ చేశారు. ప్రతి ఒక్కరు 8 కిలోమీటర్ల పరిధిలో ఉండటంతోపాటు అవసరమైన సమయంలో ఆదేశాలిస్తే నిమిషాల్లో విధులకు హాజరుకావాలనే స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రయోగాత్మకంగా శుక్రవారం రాత్రి జూబ్లీహిల్స్ జోన్ పరిధిలో ఈ చెక్ రోల్ కాల్ కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు 400 లకుపైగా అధికారులు, సిబ్బంది రాత్రి వేళ విధులకు హాజరయ్యారు.

అత్యవసర సమయంలో పోలీసులు సంఘటనస్థలానికి చేరేందుకు, అనుక్షణం అప్రమత్తంగా ఉండేందుకు ఈ విధానాన్ని ప్రారంభించినట్లు ఒక పోలీసు అధికారి తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఈ విధానాన్ని రూపొందించారన్నారు. ప్రజలకు, ఫిర్యాదుదారులకు ఏ క్షణమైన పోలీసులు వెంటనే వాలిపోతారనే సంకేతాన్ని ఇవ్వడానికి ఇది ఆస్కారమవుతుందని అన్నారు.

# చిన్నతల్లి.. వస్తున్నానని చెప్పి..!

**- న్యాయవాది శ్రీనివాసరావు మృతితో విషాదం**




ఎస్ఎఫ్ఐలో ఉన్న సమయంలో (మైకు పట్టుకున్న శ్రీనివాసరావు)



బొద్దులూరి శ్రీనివాసరావు(పాతచిత్రం)

**జూబ్లీహిల్స్, ఎప్రిల్ 11, ప్రభాతవార్తః**
దాదాపు పద్నాలుగేళ్ల క్రితం కుమారుడు మృతి చెందాడు.. ఆ జ్ఞాపకాలను తల్లి ఇప్పుడిప్పుడే మరిచిపోతుంది.. అంతలోనే అనుకోని సంఘటన ఆ తల్లికి ఇప్పుడు భర్తను దూరం చేసింది.. ఆ ఇంట తీరని విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌లోని కంచికచర్ల టోల్‌ప్లాజా వద్ద జరిగిన సంఘటనలో మృతిచెందిన సీనియర్ న్యాయవాది బొద్దులూరి శ్రీనివాసరావు మృతి ఆ కుటుంబంలో పుట్టెడు శోకాన్ని మిగిల్చింది.

**ఉమ్మడి హైకోర్టులో..**
బొద్దులూరి శ్రీనివాసరావు(58) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పనిచేస్తున్నారు. చాలా ఏళ్లుగా ఆయన అక్కడే సీనియర్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు. మైన్స్ అండ్ జియాలజీకి సంబంధించి ఆయన కేసులు ఎక్కువగా వాదిస్తుంటారు. శ్రీనివాసరావు తొలినాళ్లలో ఎస్ఎఫ్ఐలో సుదీర్ఘకాలం పనిచేశారు. అదే సమయంలో ఆయన ప్రజానాట్య మండలిలోనూ కళాకారుడిగా తన సేవలను అందించారు. అనంతరం న్యాయవాద వృత్తిలో తనదైన ముద్ర వేసుకున్నారు.

**కుమార్తె అంటే ఎంతో ప్రేమ**
కుమారుడి మరణం తరువాత శ్రీనివాసరావుకు కుమార్తె జన్మించింది. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న కుమార్తె అంటే శ్రీనివాసరావుతోపాటు ఆయన భార్య శైలజకు ఎంతో ఇష్టం. శ్రీనివాసరావు ఎక్కడున్నా ప్రతి రోజు కుమార్తెతో ఖచ్చితంగా మాట్లాడేవాడు. అలాగే శనివారం ఉదయం సైతం కుమార్తెతో మాట్లాడాడు. తాను ఇంటికి వస్తున్నట్లు చెప్పాడు. కుమార్తెను చూడలన్న ఆశ అటు తండ్రిలో, తండ్రి వస్తున్నాడన్న ఆనందం ఇటు కుమార్తెలో ఉంది. అనుకోని ప్రమాదం ఆయన ఆయువును తీయడంతో తండ్రి కోసం కుమార్తె ఇప్పుడు ఇంట్లోనే వెక్కివెక్కి ఏడుస్తుంది. నాన్న అంటూ చిన్నారి ఏడ్వడం అందరిని కంటతడిపెట్టిస్తుంది.

# 'ప్లేటు' ఫిరాయించాడు.. పోలీసులకు చిక్కాడు

**- ముందు ఢిల్లీ.. వెనుక టీఎస్ నంబరు ప్లేటు**
**- బిఎండబ్ల్యు కారుకు నంబర్లు మార్చే సిస్టం ఏర్పాటు**
**- మద్యం సేవించి పట్టుబడ్డ వాహనదారుడు**




టీఎస్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న కారు నంబరు




ఢిల్లీ రిజిస్ట్రేషన్‌తో ఉన్న నంబరు ప్లేటు

**జూబ్లీహిల్స్, ఎప్రిల్ 11, ప్రభాతవార్తః**
సాధారణంగా జేమ్స్ బాండ్ చిత్రాల్లో పోలీసులకు చిక్కకుండా హీరో ఆటోమెటిక్‌గా నంబరు ప్లేటు మార్చే దృశ్యాలను చూస్తుంటాం.. సరిగ్గా అదే తీరులో ఒక ఖరీదైన కారుకు నంబరు ప్లేటు మార్చే సిట్టంను ఏర్పాటుచేసుకొని మద్యం సేవించి ప్రయాణిస్తూ ఒక బిఎండబ్ల్యు వాహనదారుడు జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. ఆసక్తికరమైన ఈ సంఘటన వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులోని చిరంజీవి రక్తనిధి కేంద్రం ముందు జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఎస్సై నరసింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. రాత్రి 12.30గంటల ప్రాంతంలో అటుగా వచ్చిన బిఎండబ్ల్యు కారును ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా డ్రైవర్ మద్యం సేవించినట్లు గుర్తించారు. అతని రక్తంలో మద్యం మోతాదు శాతం 137 ఎంజీగా తేలింది. కారు వివరాలు నమోదు చేసే సమయంలో ముందు ఢిల్లీ రిజిస్ట్రేషన్(డీఎల్ 6సీఎం 7097)నంబరు ఉండగా, వెనుక భాగంలో టీఎస్ ఎఫ్‌క్యూ 9999 నంబరు ఉంది. వాహనం నడుపుతున్న వ్యక్తి తనను తాను గౌతమ్‌గా చెప్పుకోవడమే కాకుండా వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వలేదు. దీంతో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. వాహనాన్ని పరిశీలించగా వాహనంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బటన్ నొక్కితే వెనుక ఉన్న నంబరు ప్లేటు మారేలా ఏర్పాట్లు చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. వాహన ఇంజిన్, ఛాసిస్ నంబరు ఆధారంగా ఢిల్లీ రిజిస్ట్రేషన్ సరైనదని గుర్తించారు. అతను చేసిన మోసానికిగాను జూబ్లీహిల్స్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. నంబరు ప్లేటు మారుస్తూ చట్టాల నుంచి తప్పించుకొనేందుకు ప్రయత్నిస్తు న్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కారును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పార్కుల అభివృద్ధికి ఎంఎంసి కృషి

**-చెరువుల్లో వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో అవగాహన**
**-అక్రమణల వల్ల ట్రాఫిక్ అంతరాయం కలిగితే కఠిన చర్యలు**
**:ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**



సఫిల్‌గూడ, నేరేడ్‌మెట్ ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**
చెరువుల్లో వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో అవగాహన అక్రమాలు నిర్వహించాలని ఎంఎంసి కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు.ప్రదాన రహదారుల్లో పుత్‌పాత్‌ల అక్రమణలతో ట్రాఫిక్ అంతరాయం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మల్కాజ్‌గిరి నగర పాలక సంస్థ(ఎంఎంసి) 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం సఫిల్‌గూడ లేక్ పార్కు, నేరేడ్‌మెట్ వాయుపురికాలనీ, వాయుపురి వెస్ట్ పార్కు, యాప్రాల్, విమలా దేవినగర్ ప్రాంతాల్లో అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనర్ పర్యటించారు. ముందుగా సఫిల్ గూడ లేక్ పార్కును సందర్శించిన కమీషనర్ చెరువులో ఉన్న గుర్రపు డెక్కా తొలగించి చెరువును పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. చెరువులో ఎవరు చెత్త వేయకుండా నిరోధించాలని తెలిపారు. అలాగే వీధిదీపాలు ఎలక్ట్రిక్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను తొలగించాలన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను నాలాల్లో వేయకుండా కట్టడి చేయాలని సూచించారు. దోమల నియంత్రణకు స్ప్రేయింగ్ మరియు ఆయిల్ బాల్స్ వినియోగించాలని ఆదేశించారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, చెరువు పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. స్వయం సహాయక బృందాల సాయంతో లేక్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన ఆరోగ్యకరమైన మహిళా శక్తి-మిల్లెట్స్ ఫుడ్ కోర్టును అభినందించారు. నేరేడ్‌మెట్ వాయుపురి కాలనీ పర్యటించిన కమీషనర్ సెకండరీ కలెక్షన్ మరియు రవాణా యూనిట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని సమీక్షించారు. ట్రాన్స్ ఫార్మర్ల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఆక్రమణలను తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సెకండరీ కలెక్షన్ యూనిట్‌లో జరుగుతున్న కార్యకలాపాలను సమీకించారు అనంతరం వాయుపురి కాలనీ వెస్ట్ పార్కును సందర్శించారు. పార్క్‌లో కొత్త టాయిలెట్లు, లైటింగ్ ఏర్పాటు చేసి, సమగ్ర నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఒక షాప్ కారణంగా రోడ్డుపై ఆక్రమణ జరగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నట్లు గుర్తించారు. వాహన రాకపోకలు సాఫీగా సాగేందుకు ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు అంతేకాకుండా యాప్రాల్ ప్రాంతంలో నిర్మాణాలను పరిశీలించారు. కొనసాగుతున్న నిర్మాణాల్లో సెట్‌బ్యాక్ నిబంధనలు పాటిస్తున్నారా అనే విషయాన్ని సమీక్షించారు. అన్ని భవనాలు ఆమోదించిన నిబంధనలకు అనుగుణంగా ఉండేలా టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీటితో పాటు విమలాదేవినగర్‌లో భవన నిర్మాణంలో ఆమోదించిన అనుమతులు, పరిమితులు,నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అనే విషయాన్ని అధికారులు నిర్ధారించాలని ఆదేశించారు. ఎలాంటి ఉల్లంఘనలు ఉన్నా కఠినంగా పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అక్రమ ఈ-సిగరెట్ రాకెట్ గుట్టురట్టు

**-ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్స్ సిగరెట్టు వేప్స్

**గోషామహల్ ఏప్రిల్ 11ప్రభాతవార్త:**
అక్రమంగా ఈ-సిగరేట్లు అమ్మకాలు చేస్తున్న ముగ్గురు నిందితులనుంచి, టాస్క్‌ఫోర్స్,ఖైరతాబాద్ జోన్ బృందంతోపాటు నాంపల్లి పోలీసుల సమన్వయంతో దాడులు నిర్వహించి సుమారుగా34లక్షలమూడువేల 300 రూపాయల సొత్తును స్వాధీనం చేసుకున్నారు.నాంపల్లి పోలీసుల కథనం ప్రకారం...వివరాలు ఇలా ఉన్నాయి.నాంపల్లిబజార్‌ఘాట్ ఏ,బ్యాటరీలైన్ సమీపంలో అక్రమంగా ఈసిగరేట్లను అమ్మకాలు చేస్తున్నట్లువిశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్,నాంపల్లి పోలీసుల దాడులు నిర్వహించారు. ద్విచక్ర వాహనంపై మొహమ్మద్ అహ్మద్ నిషేదిత ఈ-సిగరేట్లను సరఫరా చేస్తున్నాడు.సోషల్ మీడియా గ్రూపుల ద్వారా స్టాక్ వివరాలను పంపి ఆర్డర్లు స్వీకరించి,రాపిడో,పోర్టర్ వంటిడెలివరీ సర్వీసుల ద్వారా పంపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకుని ప్రత్యేక నిఘావేసి అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఢీల్లికి చెందిన అంకిత్ పార్సిల్ సర్వీస్ ద్వారా సరుకునుభారీగా కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు.నాంపల్లి ఆగాపురా ప్రాంతానికి చెందిన మొహమ్మద్ అసద్ రజాఎలియాస్ అర్హన్(30),ఉప్పర్‌పల్లి అత్తాపూర్ ప్రాంతానికి చెందిన వినీత్‌మంత్రి(33) అదుపులోకి తీసుకుని వారి నుంచి సుమారు 999 ఎలక్ట్రానిక్స్ సిగరేట్లు(వివిధ బ్రాండ్లు)ను స్వాధీనం చేసుకున్నారు.వాటి విలువ సుమారు 34లక్షల,మూడువేల,300 రూపాయలు ఉంటుందన్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.ఈకేసును టాస్క్‌ఫోర్స్ డిసిపి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ పర్యవేక్షణలో ఖైరతాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి.రాఘవేందర్,ఎస్.ఐ,కృష్ణ,నాంపల్లి పోలీసు బృందం ఈ ఆపరేషన్‌లోన నిందితులనుఅదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. తదుపరి విచారణ నిమిత్తం నాంపల్లి పోలీసులకు అప్పగించారు.ప్రత్యేక నిఘా వేసి చాకచాక్యంగా పట్టుకున్న పోలీసు బృందాన్ని డిసిపి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అభినందించారు.

## బైక్ అదుపుతప్పి..స్పాట్‌లోనే ఇద్దరు యువకులు మృతి

**అత్తాపూర్ ఏప్రిల్11 ,ప్రభాతవార్త :**





బైక్ అదుపుతప్పి ఇద్దరు యువకులు స్పాట్‌లోనే ప్రాణాలు విడిచిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం...బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకుల బైక్ ఒక్కసారిగా హిమయత్ సాగర్ సమీపంలో అదుపు తప్పడంతో రోడ్డు ప్రమాదం చోటుచేసుకొని కిందపడిపోయారు.దీంతో ఘటన స్థలంలోనే అబ్దుల్ సోహెద్ (20), షేక్ సాహిల్ (17)లు తీవ్ర గాయాలై ప్రాణాలు కోల్పోయారు.ఇద్దరు యువకులు ఎలక్ట్రిషియన్లుగా పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## తట్టిఖానా జలమండలి కార్యాలయం వద్ద ఆందోళన



జలమండలి కార్యాలయం ముందు ఆందోళన

**జూబ్లీహిల్స్, ఎప్రిల్ 11, ప్రభాతవార్తః**
గత రెండు నెలలుగా నీటి సరఫరా సరిగా కావడం లేదని వెంకటేశ్వరనగర్ వాసులు బంజారాహిల్స్‌లోని తట్టిఖానా జలమండలి కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న బంజారాహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకొని వారికి సర్ధి చెప్పారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములుచౌహాన్‌కు స్థానికులు తమ సమస్యను మొరపెట్టుకున్నారు. గత రెండు నెలలుగా నీటి సరఫరా సరిగా కావడం లేదని, అర్ధరాత్రి వేళ నీటిని వదులుతున్నారన్నారు. అంతేకాకుండా వెంకటేశ్వరకాలనీలో ఉన్న వాల్వ్‌ను లైన్‌మెన్ వదలడం లేదని, ఈ కారణంగానే నీరు అతితక్కువ ప్రెషర్‌తో వస్తుందన్నారు. వాల్వ్‌ను తొలగించడంతోపాటు లైన్‌మెన్‌ను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాములు చౌహాన్ తట్టిఖానా జలమండలి మేనేజర్ అభిషేక్‌తో మాట్లాడారు. బస్తీవాసులు ఎదుర్కొంటున్న సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. లైన్‌మెన్ కారణంగానే ఈ సమస్య తలెత్తుతుందన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసం సమీపంలోనూ ఇదే తరహా సమస్య ఉందని సూచించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రాంజీ, రతన్, రాజేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్,చిత్రంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్‌ఖాదర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**
మహాత్మా జ్యోతిరావు పులే 199వ జయంతి వేడుకలు ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్ హాజరయ్యారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, వారికి విద్యను అందించడం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాంతం కృషి చేశారన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే జ్యోతిరావు పూలేకు అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్లు వినోద్ భార్గవ, నారాయణ, శ్రీనివాస రెడ్డి, సీజీఎం ప్రభు, బీసీ సంక్షేమ సంఘాల నేతలు జయరాజ్, రామరాజు, నాయకులు సాయికిరణ్ గౌడ్, నర్సింగ్ రావు, జలమండలి కార్మిక నాయకులు రాజిరెడ్డి, రాంబాబు యాదవ్, జహంగీర్, ఎల్లమయ్య ఉద్యోగులు పాల్గొన్నారు.

# మరో కొత్త సైబర్ మోసం..!

**- వాటర్ బోర్డు బిల్లుల పేరుతో మోసాలు- ప్రజలకు సిపి సజ్జనార్ హెచ్చరిక**



**హైదరాబాద్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త**
సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని నగర కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. 'మీ నీటి బిల్లు బకాయి ఉంది. వెంటనే డబ్బులు చెల్లించకపోతే వాటర్ కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ వాటర్ బోర్డు అధికారుల పేరుతో ఫోన్‌చేసి ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తున్నారు.ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు.

**సైబర్ కేటుగాళ్ల వలలో చిక్కుకోవద్దు..**
మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం'అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత 'హెచ్‌ఎండబ్ల్యుఎస్ఎస్‌బి వాటర్ బిల్ అప్‌డేట్' అనే పేరుతో ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ ఎపికె ఫైల్ అని పోలీసులు హెచ్చరించారు.

**ఎపికె ఫైల్ ద్వారా జరిగే ప్రమాదం..**
ఈ ఫేక్ ఎపికె ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. దీంతో వారు ఫోన్ కాల్స్‌ను డైవర్ట్ చేయగలరని, మెసేజ్‌లు, ఒపిటిలను చదవగలరని, బ్యాంకింగ్ యాప్‌లను గమనించాలన్నారు. యూజర్ తెలియకుండానే ట్రాన్సాక్షన్లు చేయగలరని చెప్పారు. ఈ విధంగా క్షణాల్లో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు.నగర పాలక సంస్థలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏ తిశిరీ ఫైల్‌ను కూడా ఇన్‌స్టాల్ చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజలు తమ నీటి బిల్లులను కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే చెల్లించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 నంబర్‌కు కాల్‌చేసి అధికారులకు సమాచారం ఇవ్వాలని సీపీ సజ్జనార్ తెలిపారు.

## మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలి


కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అత్వాలేను సత్కరించిన పద్మ

**సైఫాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అత్వాల్‌కు జాతీయ బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మాకోరారు. ఈ మేరకు శనివారం నాడిక్కడ మహిళా సంఘం ప్రతినిధి బృందం మంత్రికి ఒక వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల 16వ తేదీన జరగనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించేవిధంగా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర మంత్రిని ఆమె ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్ళు బన్నే దివ్య, లక్ష్మీ సౌజన్య, అనురాధ, సి.హెచ్.పద్మ, వసంత, దీప పాల్గొన్నారు.

## నాల్గో రోజుకు చేరిన ఆర్టిజన్ల నిరవధిక సమ్మె


డీఈ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఆర్టిజన్లు, అన్‌మ్యాన్డ్, పీస్‌రేటు కార్మికులు

**చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఎఇ జెఎసి), హైదరాబాద్ సౌత్ సర్కిల్ చార్మినార్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిజన్లు, అన్‌మ్యాన్డ్, పీస్‌రేటు కార్మికులు గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. సాలార్‌జంగ్ మ్యూజియం సమీపంలోని డివిజనల్ ఇంజనీరు కార్యాలయం ముందు బయటాయించి తమ నిరసన తెలుపుతున్నారు. న్యాయపరమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. టివిఎఇ జెఎసి నేతలు మాట్లాడుతూ విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్స్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని, ఆర్టిజన్లకు ఎపిఎస్ఇబి సర్వీసు రూల్స్ వర్తింప చేయాలని, టిజిఎన్‌పిడిసిఎల్, టిజిఎస్‌పిడిసిఎల్‌లలో అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేయాలని, 2018కి ముందు నుండి పనిచేస్తూ ఇప్పటికీ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని, పీస్‌రేట్ కార్మికులకు జీ.వో.నెం.11 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని, 2026 పీఆర్‌సిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో జెఎసి నేతలు, ఆర్టిజన్లు ముహమ్మద్ అలీఖాన్, సయ్యద్ ఖరీమ్, నందీశ్వర్, ముహమ్మద్ హుస్సేన్, ఎం.ఎ.సలీమ్, జి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టం అమలు చేయాలి: వేముల రామకృష్ణ


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బిసి విద్యార్థి జెఎసి చైర్మన్ వేముల రామకృష్ణ

**హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
విద్యా హక్కు చట్టం అమలు చేయాలని తెలంగాణ బిసి విద్యార్థి జెఎసి చైర్మన్,మహాత్మ జ్యోతిబాపూలే ప్రభుత్వ ఉత్సవ కమిటీ కన్వీనర్ వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. స్త్రీ విద్యకు పూలే ఆద్యుడు గుర్తుచేస్తూ స్త్రీలకు ఉచిత విద్య అందించాలన్నారు. శనివారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ఎస్సీ బాలికల హాస్టల్స్‌లో ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. అంతకు ముందు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే ఈ సమాజం యొక్క రూపురేఖలు మార్చగలం అని నమ్మిన వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. స్త్రీ విద్యనభ్యసించే హక్కు లేని రోజుల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొని తన భార్య సావిత్రిబాయిని చదివించి, ఆమెను భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్త్రీలకు ఉచిత విద్య అందివ్వాలి, విద్యా హక్కు చట్టం అమలు చేయాలి, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ బడును తీర్చిదిద్దాలని, డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర కేంద్ర బడ్జెట్లో 20శాతం బడ్జెట్ విద్యకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## మా కాలనీకి రోడ్డు వేయండి


శ్రీరాంనగర్‌లో పరిశీలిస్తున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి, విప్లవ్‌కుమార్ తదితరులు.

**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**
తమ కాలనీలో డ్రైనేజీ పైపులైను కోసం రోడ్డు తవ్వి పనులు పూర్తైనా రోడ్డు వేయలేదని, దీంతో తాము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని బంజారాహిల్స్ డివిజన్ శ్రీరాంనగర్ కాలనీ వాసులు కోరారు. సమస్యలపై శంకారావంలో భాగంగా బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ విప్లవ్ కుమార్‌లు ఈ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. రెండు నెలలుగా రోడ్డు లేకపోవడంతో ఇబ్బంది ఎదురవుతుందని, అలాగే మజీద్ వెనకాల నాలా పూడిక తీత తీయలేదన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో ఈ పనులను పూర్తి చేయకుంటే సమస్య మరింత తీవ్రమవుతుందన్నారు. సమస్యలు విన్న గోవర్ధన్‌రెడ్డి జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగ ఈఈ విజయ్ కుమార్, ఏఈ మోహన్‌రావు, జలమండలి తట్టిఖాన్ సెక్షన్ మేనేజర్ అభిషేక్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రావుల విజయ్‌కుమార్, శ్రీనివాస్‌నాయుడు, సుజాత, అక్తర్, రమేష్, శ్రీధర్, శంకర్, ముర్తుజా, ఇబ్రహిం, ఫయాజ్, మహబూబ్ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**చార్మినార్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
పాతబస్తీ పురానాపూల్ శ్మశానవాటిక ఆవరణలో గుర్తు తెలియని ఓ మహిళ మృత దేహం పడి ఉంది.సమాచారం అందుకున్న కామాటిపుర పోలీసులు సంఘటన స్థలానికి గుర్తు తెలియని ఆ మహిళ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.గుర్తు తెలియని మహిళ బిక్షాటన చేస్తు జీవనాన్ని గడుపుతున్నది.వడ దెబ్బకు చని పోయి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు.ఈ కేసును కామాటిపుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


1వ వార్డు బాపూజీ నగర్‌లో పూలేకు నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్,మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు తదితరులు


బోయిన్‌పల్లిలో పూలేకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు


నిమ్స్‌లో పులె చిత్రపటానికి నిమ్స్ డైరక్టర్ డాక్టర్ నగరి బీరప్ప వైద్యులు, సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు.


ఫిల్మ్‌నగర్‌లో పులె విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దానం నాగేందర్, దేశం శ్రీనివాస్‌గౌడ్ తదితరులు.


జూబ్లీహిల్స్ డివిజన్‌లో నిర్వహించిన పులె జయంతి వేడుకల్లో పాల్గొన్న ఖైరతాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి.


పులె విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, ముద్దంగుల శ్రీనివాస్ తదితరులు.


అంబర్‌పేటలోని అలీ కేఫ్ చౌరస్తా వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న పిసిసి మాజీ కార్యదర్శి లక్పతి యాదగిరిగౌడ్


జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,ఆనంద్ గౌడ్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి


రాజీవ్ గాంధీ నగర్‌లో జ్యోతిరావు పూలేకి నివాళులు అర్పిస్తున్న నాయకులు


జ్యోతిరావ్ పూలేకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్


లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

# మహాత్మజ్యోతి రావు పూలే సేవలు మరువలేనివి


పురానాపూల్ చౌరస్తా మహాత్మాజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బిజెపి నేతలు


హిమాయత్‌నగర్‌లోని వైజంక్షన్‌లో పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన ఓబిసి నాయకులు



దారుల్‌షిఫా ప్రభుత్వ బాలుర అంధుల ప్రాథమిక పాఠశాలలో జ్యోతిరావు పూలే, కస్తూరి బాయ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ ఐఏఎస్ పి.వెంకట్‌రెడ్డి వారి జీవిత విశేషాలను వివరించారు. చిత్రంలో ప్రధానోపాధ్యాయులు మండడి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు అమ్జద్‌ఖాన్, రవికాంత్, రవీందర్‌రెడ్డి, జానయ్య, మలిహా, విద్యార్థులు.


మహాత్మారావు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా రాజేంద్రనగర్‌లోని పూలే విగ్రహానికి మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పత్యర సువర్ణ. దాని జంగమ్మ మంజుల ఉన్నారు.


జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసిన నివాళులర్పిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు,చిత్రంలో శంభుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు


హరిబౌలి అశోక్ పిల్లర్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్, బిజెపి నేతలు ఎం.కుమార్, చేతన్ కుమార్ సూరి, కరంజయ, లక్ష్మణ్, వీరమణి తదితరులు.


మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాశం సురేందర్,బిజెపి సీనియర్ నాయకులు ఎం.కుమార్,నాయకులు


బాబుల్‌రెడ్డి నగర్‌లో జరిగిన సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి,


మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు బోధన, బోధనేతర సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్ మండల సహాయ కార్యదర్శి జె విజయ్ ఆనంద్ గౌడ్ మండల కౌన్సిల్ సభ్యులు జె.సదానంద గౌడ్, మధు,తదితరులు



గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని శారద నగర్ కాలనీ సర్కిల్ వద్ద జరిగిన జ్యోతి రావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న బండారు దత్తాత్రేయ తదితరులు..


జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీసీ పొలిటికల్ ఫ్రంట్ నేతలు బాలగోని బాలరాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్,ఎలికట్టి విజయ్ కుమార్ తదితరులు



అడిక్ మెట్ లో అస్లాం, హరీష్, కె.సురేందర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు



గాంధీనగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మారిశెట్టి నరసింగ రావు ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్

## పూలే సేవలను గుర్తించి 'భారతరత్న' అవార్డును ప్రకటించాలి : బిసి నేతలు


పూలే దంపతుల విగ్రహాలకు నివాళులు అర్పిస్తున్న వి.హనుమంతరావు, ఆళ్ల రామకృష్ణపూలే, నరేందర్‌గౌడ్, జి.రామన్‌గౌడ్ దంపతులు, తదితరులు

**సైఫాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్‌పూలే చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గర్తించి 'భారతరత్న' అవార్డును ప్రకటించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. పూలే 199వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం హైదర్‌గూడలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ చౌరస్తాలో జ్యోతిరావ్‌పూలే, మాతా సావిత్రిబాయిపూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, విగ్రహాల దాత, జాతీయ ఓబిసి మేధావుల ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణపూలే, బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ టి.చిరంజీవులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే పూలే దంపతులు బిసిల, మహిళల చదువుల కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. వారి జీవితాలు భావి భారత పౌరులకు ఆదర్శమన్నారు. సావిత్రిబాయిపూలే మహిళల విద్యాభివృద్ధి కోసం ఎన్నో అవమానాలకు గురైనప్పటికి విద్యను అందించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్, హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దంపతులు జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, రామన్‌గౌడ్, భీమగాని సౌజన్య, మట్టా జయంతిగౌడ్, బెక్కం వెంకట్ తదతరులు పాల్గొన్నారు.

## ఎస్సీల సంక్షేమ కోసం నూతన తెలంగాణ ఎస్సీ సంక్షేమ సంఘం


సమావేశంలో పాల్గొన్న పతాధికారులు

**సైఫాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కొంత మంది పతాధికారులు, సభ్యులు ఉద్యోగాల్లో పదవి విరమణ చేయడంతో ఆనేక ఖాళీలు ఏర్పడి స్థబతగా ఉండిపోయింది. కాగా శనివారం నాడిక్కడ జై భీంభవన్‌లో షెడ్యూల్డ్ కులాల సీనియర్ నాయకులు సమావేశంమై నూతనంగా తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘంగా నామకరణం చేసి రాష్ట్ర కమిటీ పునర్వ్యవస్థీకరించబడింది. మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.యాదగిరి, మాజీ అధ్యక్షుడు టి.పద్మారావు, మాజీ ఉపాధ్యక్షుడు టి.బెలన్న, మాజీ సెక్రటరీ జనరల్ మీసాల సైదులు తదితరులు సమావేశమై తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘంకు నూతన అధ్యక్షుడిగా జి.మధుసూదనరావు, ఉపాధ్యక్షుడిగా బండి భీమ్, ప్రధాన కార్యదర్శిగా మీసాల సైదులు, సంయుక్త కార్యదర్శులుగా ఎం.పల్లవి, నర్సిములు, బి.శంకర్ బాబు, ఆర్.సంపత్‌కుమార్, బి.రమేష్‌కుమార్, గోరటి అరుణ, బురం అభినవ్, కె.సరళవిద్యాసాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్.విజయ్‌కృష్ణ, కోశాధికారిగా బోధిశ్రీ, కార్యనర్వాహక సభ్యులుగా ఎం.బాబురావు, ఎం.కేశవులు, ఎం.శ్రీనివాస్‌శంకర్, డి.శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, కే.రమేష్‌బాబు, బి.నర్సింగ్‌రావు, ఆర్.కృష్ణ నియమితులైనారు. ఈ సందర్భంగా పతాధికారులు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆనేక సమస్యలపై చర్చించడం జరిగింది. రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘాలను సర్వశక్తిమంతంగా బలోపేతం చేయాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

## భక్తిశ్రద్ధలతో సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం


బాగ్ లింగంపల్లి శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయ నిర్మాణ సమితి (ట్రస్ట్) ఆధ్వర్యంలో ద్వారకామయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

**చిక్కడపల్లి ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** భక్తులు తిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య బాగ్ లింగంపల్లి శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయ నిర్మాణ సమితి (ట్రస్ట్) ఆధ్వర్యంలో ద్వారకామయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. శ్రీ పరాభవ నామ సంవత్సర చైత్ర మాస శుక్ల పక్ష నవమి తిథి పురస్కరించుకుని సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఉదయం నుండి స్థాపిత దేవతా మండపారాధన హోమం, సాయిబాబా విగ్రహానికి శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, మంగళ హారతి కార్యక్రమాలు భక్తుల జయజయధ్వానాల మధ్య జరిగాయి. ఆలయం వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పవిత్ర కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంగణమంతా సాయి నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తనిఖీలల్లో వాహనాలు, అక్రమ గ్యాస్ సిలిండర్లు, మద్యం సీజ్..


తనిఖీలల్లో స్వాధీనం చేసుకున్న వాటిని పరిశీలిస్తున్న అధికారులు.

**కార్వాన్,ఏప్రిల్ 11(ప్రభాతవార్త)** సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,గోల్కొండ జోన్ పరిధిలోని మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున గోల్కొండ జోన్ డి.సి.పి.జి.చంద్ర మోహన్ పర్యవేక్షణలో అడిషనల్ డి.సి.పి.బి.కృష్ణ గౌడ్,గోషామహల్ ఏ.సి.పి.ఎస్.సుదర్శన్,కుల్సుంపురా ఏ.సి.పి.తిరుపతి,మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాఘవేంద్ర,అడిషనల్ ఇన్‌స్పెక్టర్ పి.మహేందర్,గోల్కొండ జోన్ పరిధిలోని ఎస్.హెచ్.ఓ.లు,సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్ సిబ్బందితో కలిపి 184 మంది నేర నియంత్రణ తనిఖీలు నిర్వహించారు.స్టేషన్ పరిధిలోని జుమ్రాత్ బజార్‌లోని లాలాభవన్ నుండి రాహుల్ ఫుట్‌వేర్ వరకు,లాలా భవన్ నుండి కున్నా పాన్ షాప్ వరకు,లాలా తాలీమ్ నుండి టక్కర్‌వాడి వరకు.బుధే బాబా హనుమాన్ దేవాలయం నుండి టక్కర్‌వాడి,లోయర్ ధూల్‌పేట్ పరిసర ప్రాంతాలల్లో తనిఖీలు నిర్వహించగా సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు 28,అక్రమ మద్యం 49.4 లీటర్ల విస్కీ,బీరు సీసాలు ,ఖాళీ కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు 22,డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు 12,చిన్న గ్యాస్ సిలిండర్లు 79 స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ..సామాన్య పౌరులలో భద్రతా భావాన్ని పెంపొందించడం, అసాంఘిక శక్తులపై నిఘా ఉంచడం,నేరస్తులలో భయాన్ని కలిగించడమే ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

## కూచిపూడి నర్తకికి నృత్యంలో డాక్టరేట్

**యూసుఫ్‌గూడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
ప్రముఖ కూచిపూడి నర్తకి కొరియోగ్రాఫర్ పరిశోధకురాలు భోగిరెడ్డి శ్రావ్య మానసకు హెచ్‌సీయు నుంచి నృత్యంలో పీహెచ్‌డి ప్రధానం చేశారు. ఆమె డాక్టర్ థీసిస్ శ్రీర్షిక తెలుగు సినిమాలలో నృత్యం, మార్పులు, పరిణామాలు అనే అంశంపై పరిశోధనలు చేశారు. కూచిపూడి భరతనాట్యం వంటి భారతీయ శాస్త్రీయ నృత్యం సాంప్రదాయాలు, కొరియోగ్రాఫ్‌పై లోతుగా అధ్యయనం చేశారు. 18 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగి ఉన్న ఆమె ఇప్పటివరకు 15 వందలకు పైగా జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శ నలు ఇచ్చి భారతీయ, శాస్త్రీయ నృత్యాన్ని దేశ విదేశాల్లో ప్రచారం చేశారు. ఆమె ప్రదర్శనలు సాంకేతిక నైపుణ్యం, భావ వ్యక్తీకరణ లోటు, వినూత్నకథనా శైలితో ప్రత్యేక గుర్తింపును పొందారు. శ్రావ్య మానస డాన్స్ ఎన్సెంబుల్ (ఎస్ఎమ్‌డియి) స్థాపకురాలు. ఇది భారతదేశం లో అతిపెద్ద శాస్త్రీయ నృత్య ప్రొడక్షన్ గ్రూపుల్లో ఒకటి, ఒకేసారి 50నుంచి 150 మంది మధ్య నర్తకులతో భారీ ప్రదర్శనలు నిర్వహించగలదు. ఈ సంస్థ ద్వారా ఆమె అనేక విస్తృత ప్రొడక్షన్‌లు నిర్వహించింది.

## దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం భరోసా : కిషన్ రెడ్డి



దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**తార్నాక,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తుందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం లాలాపేట్‌లోని కార్తీక గార్డెన్‌లో దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు, వీల్ చైర్లను, హియరింగ్ ఎయిడ్స్,ఊతకర్రలు,సెల్‌ఫోన్లు వంటి 2 కోట్ల రూపాయల విలువ చేసే పరికరాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో ప్రతి వ్యక్తికి సహాయం అందించడమే లక్ష్యమన్నారు. దివ్యాంగులకు విద్యా,ఉద్యోగాల్లో 3 నుంచి 4 శాతానికి పెంచిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, బిజెపి నేతలు మేకల సారంగపాని, నాగేశ్వర్ రెడ్డి, సుక్క గణేష్ ముదిరాజ్, అంబాల రాజేశ్వర్, పోచయ్య యాదవ్,వెంకటేశ్ గౌడ్,వీరన్న, సుబ్బారావ్ తదితరులు పాల్గొన్నారు.

## పికెట్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



పికెట్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రయాణికులకు,బాట సారులకు చల్లని మంచినీటిని అందించేందుకు సామాజిక కార్యకర్త గిరిధర్ ముందుకు రావడం అభినందనీయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శనివారం పికెట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా గత 15 సంవత్సరాలుగా కంటోన్మెంట్‌లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుద్దు సత్య నారాయణ, సాంబశివ, ఆనంద్, సురేఖ, ధను శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి



పెరుమాల్ దేవాలయంలో పూజలు చేస్తున్న ఆలయ ధర్మకర్తలు

**కంటోన్మెంట్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ శివాజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ దేవస్థానంలో శనివారం జీర్ణోద్ధరణ మహా కుంభాభిషేక ప్రతిష్టాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామి వారికి 108 కళశాభిషేక వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకట్ రాజు, ఆలయ రెన్యువేషన్ కమిటీ మెంబర్లు దర్గ రవి, ప్రకాశ్, కోటేశ్వర్ రావ్, శేఖర్ ముదిరాజ్, నాగేశ్, రాజు,ఇటుక గోపి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన తలసాని



మల్లయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తలసాని

**సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించారు.అమీర్‌పేట్ డివిజన్ పరిధిలోని బల్కంపేట్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మల్లయ్య గౌడ్ ఇటీవల గుండె చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని, బల్కంపేట్‌లోని సన్‌రైజ్ అపార్ట్‌మెంట్‌లో ఉన్న వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.మల్లయ్య గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామ న శేషుకుమారి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయ కులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, నర్సింహ, కట్టా బలరాం, వనం శ్రీనివాస్, నారాయణ రాజు, సుమిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**బన్సీలాల్ పేట డివిజన్‌లో**

బన్సీలాల్ పేట డివిజన్ లోని జీవైఆర్ కాంపౌండ్ కు చెందిన బిఆర్ఎస్ నాయకుడు కుమార్ తండ్రి ఎల్లయ్య ఇటీవల మరణించారు. శనివారం కాంపౌండ్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలోని నివాసానికి వెళ్లి కుమార్, ఆయన తల్లి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీ ప్రతి, కుమార్ యాదవ్, వెంకట్ బాబు, జనార్దన్, శాంతి కుమార్, అబ్బాస్, ఫహీం తదితరులు ఉన్నారు.

## అగ్నికి ఆహుతైన ఎస్‌వీఎన్ ఈవెంట్స్‌గోదాంను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



సంఘటనా స్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

**దుండిగల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతైన ఎస్‌వీఎన్ ఈవెంట్స్ కార్యాలయ సంఘటనా స్థలిని శని వారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్వీఎన్ ఈవెంట్స్ ప్రొప్రైటర్, బాధితుడు వెంకటేష్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కి ప్రమాదతీరును వివరించి కన్నీటి పర్యాంత మయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రమాదాలు తరచూ జరుగుతు న్నాయని ఎస్వీఎన్ ఈవెంట్స్ గోదాం కాలిన సంఘటనలో ప్రొప్రైటర్ వెంకటేష్‌కు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, ప్యాక్స్ చైర్మన్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షు లు పోలే శ్రీనివాస్, పుప్పాల భాస్కర్,మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, అలు గారి సత్య నారాయణ, సగ్గిడి శ్రీనివాస్ రావ్, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీ నారాయణ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్, ధనుంజయ్, దా మోదర్, రఘుపతి రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై ఉక్కుపాదం



చిక్కడపల్లి మెట్రో స్టేషన్‌ల వద్ద ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

**చిక్కడపల్లి ఏప్రిల్చి 11 ( ప్రభాతవార్త ) :** నారాయణగూడ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వరకు రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు శనివారం విరుచుకుపడ్డారు. పాదచారుల నడకకు ఆటంకం కలిగిస్తున్న అక్రమ కట్టడాలు, దుకాణాల ముందటి పొడిగింపులను భారీ యంత్రాల సహాయంతో తొలగించారు. ట్రాఫిక్1 డీసీపీ అవినాష్ కుమార్ నేతృత్వంలో సికింద్రాబాద్, ఖైరతాబాద్ జోన్ల పోలీసులు సంయుక్తంగా ఈ ఖిరోప్ డ్రైవ్‌ఖిను నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లను వ్యాపార అవసరాలకు వాడుకుంటూ పాదచారుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని హెచ్చరించారు. రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించి, సాఫీగా వాహనాల రాకపోకలు సాగేలా ఇలాంటి డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపార సంస్థలు, తోపుడు బండ్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రాములు, ఏసీపీలు శ్రీనివాస్ (సికింద్రాబాద్), మోహన్ కుమార్ (ఖైరతాబాద్)తో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు ఏడుకొండలు, డి.వెంకట్ రెడ్డి, కె.సత్యనారాయణ, కౌశిక్, ఇమ్మాన్యుయేల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ్‌నగర్‌లో అభివృద్ధికి 'బాటలు' వేస్తాం : ఎమ్మెల్యే దానం



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు.

**జూబ్లీహిల్స్, ఎప్రిల్ 11, ప్రభాతవార్తః** బంజారాహిల్స్‌లోని ఉదయ్‌నగర్‌లో అభివృద్ధికి బాటలు వేస్తామని ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఉదయ్‌నగర్ కాలనీలో రూ. 49 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తాను మంత్రిగా ఉన్న సమయంలో మంత్రుల నివాసానికి ఇబ్బందిగా ఉందని ఈ బస్తీని తొలగించాలని ప్రతిపాదిస్తే తాను అడ్డుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా నాటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్ సైతం ఈ బస్తీకి ప్రత్యక్షంగా వచ్చి పరిశీలించిన మొదటి ముఖ్యమంత్రి అన్నారు. దాదాపు 135 మీటర్ల పనులను పూర్తిచేయడంతోపాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఇక్కడ చేపడుతున్నట్లు తెలిపారు. ఉదయ్‌నగర్‌తోపాటు షౌకత్‌నగర్, వెంకటేశ్వరనగర్, జహీరానగర్, సింగాడికుంట తదితర ప్రాంతాలకు త్వరలోనే 24 గంటలపాటు నీరు వచ్చేందుకు అవసరమైన పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ప్రతిపాదనలను, పనులను చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం ప్రభు, జీహెచ్ఎంసీ ఎస్ఈ విజయ్‌కుమార్, ఏఈ మాధవరావు, న్యాక్ ఇంజనీర్ సృజన, బస్తీ అధ్యక్షుడు రమణతోపాటు కాంగ్రెస్ నేతలు రాములు చౌహాన్, జావిద్, నజీర్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు అందజేత



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న హన్మంత్‌రెడ్డి

**నిజాంపేట్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని శనివారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు. చింతల్‌కు చెందిన వేముల లక్ష్మమ్మకు రూ. 60,000, గాయం సుస్మిత రెడ్డికి రూ. 60,000, రంగనగర్ కాలనీ, చింతల్‌కు చెందిన నాగరాజుకు రూ.60,000, కూకట్ పల్లికు చెందిన గోంగుల రాజుకు రూ.56,500, బాచుపల్లికు చెందిన కొర్ర సునీత రాణికు రూ.47,500 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వార్షిక ఉజ్జీవ సభల కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద్



ఎమ్మెల్యే వివేకానంద్‌ను ఆశీర్వదిస్తున్న పాస్టర్లు

**దుండిగల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి చర్చ్ గాగిల్లాపూర్‌లోని ఐపిసి హెర్మోన్ పెంతకోస్తు చర్చి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంఘ వార్షిక ఉజ్జీవ సభల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. దేవుని వాక్యము ద్వారా వ్యక్తిగత మార్పు, శాంతి, సమాజ సౌహార్దం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సుబ్బారావు, వి.ఎస్.రావు, సంఘ సభ్యులు సురేష్, గోపి రెడ్డి, సురేష్, యోబు, పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, పాక్స్ చైర్మన్ మిద్దెల బా ల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, జక్కుల కృష్ణా యాదవ్, నాయకులు మహేష్, వారాల వినోద్ పాల్గొన్నారు.

## అమీర్‌పేట్‌లో దివ్యాంగులకు పరికరాల పంపిణీ



:దివ్యాంగులకు పరికరాల పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** సనత్ నగర్ నియోజకవర్గంలోని అమీర్‌పేట్ గ్రౌండ్‌లో దివ్యాంగులకు అవసరమైన సహాయక పరికరాలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు వీల్‌చైర్లు, వాకింగ్ స్టిక్స్, ఇతర అవసరమైన పరికరాలను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు పలు పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.దివ్యాంగులు సమాజంలో సమాన అవకాశాలు పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహాపడిపూజకు రావాలని ఎంపి విశ్వేశ్వర్ రెడ్డికి ఆహ్వానం



**అత్తాపూర్ ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** హదర్‌గూడలో ఈనెల 14న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజను ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.శనివారం చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ప్రణవ భక్త సమాజం ప్రచార కార్యదర్శి సాబాద విజయ్ కుమార్,సభ్యులు కాకులారం కృష్ణలు కలిసి 27వ మహాపడిపూజ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మల్కి దాస్ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో 27వ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి విషు మహాపడిపూజ ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు.

## సిక్కులు విద్యా,వ్యాపార రంగంలో రాణించాలి



సెంట్రల్ గురుద్వారా అధ్యక్షులుగా ఎన్నికైన త్రిలోక్‌సింగ్‌ను సన్మానించిన ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎస్.ధన్‌రాజ్‌మాదిగ

**అఫ్జల్‌గంజ్,ఏప్రిల్ 11ప్రభాతవార్త:** గౌలిగూడ సెంట్రల్ గురుద్వారా ప్రభంధక్ కమిటి నూతన అధ్యక్షులుగా సర్దార్ త్రిలోక్ సింగ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి ఎస్.ధన్‌రాజ్ మాదిగ మర్యాద పూర్వకంగా కలిసి సర్దార్ త్రిలోక్‌సింగ్‌ను శాలువకప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిక్కులు విద్యా,వ్యాపార రంగంలోరాణిస్తూ సమాజాభివృద్ధి కొరకు ముందు వరుసల ఉండాలన్నారు.కార్యక్రమంలో బజ్జుసింగ్, యోగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ జన సమితి ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో పాల్గొన్న సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, గ్రేటర్ అధ్యక్షుడు నర్సయ్య, గుండెల్లి రవీందర్ యాదవ్ తదితరులు

## సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం

**కార్వాన్,ఏప్రిల్ 11(ప్రభాతవార్త)** రోజురోజుకూ నగరంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు గోల్కొండ జోన్ డీసీపీ జి.చంద్ర మోహన్ టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం ఆటో ద్వారా ప్రచారంను ప్రారంభించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ..ఫోన్లకు వచ్చే అనుమానాస్పద లింక్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని,వ్యక్తిగత వివరాలు,ఓటీపీ లను ఎవరికీ తెలపకూడదని సూచించారు.రిమోట్ యాక్సెస్ యాప్‌ల ద్వారా జరిగే మోసాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతోందన్నారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించాలన్నారు.ఈ విషయాలను పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ (మైకు) అమర్చిన ప్రత్యేక ఆటో ద్వారా టోలిచౌకిలోని ప్రధాన కూడళ్లు,నివాస ప్రాంతాల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో టోలిచౌకి ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్,డి.ఐ.జి.బాలరాజ్,అడ్మిన్ ఎస్.ఐ.సతీష్ కుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**సరూర్‌నగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పహాడీషరీఫ్ పోలీసులు స్వాధీనం చేసుకొని కేసును నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. పోలీస్ స్టేషన్ పరిధిలోని పహాడీషరీఫ్ జామా మసీద్ వద్ద శనివా రం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా రేషన్ బి య్యం లోడ్‌తో వెళ్తున్న టిఎస్ 13 యుబి 6510 నెంబర్ గల అశో క్ లీలాండ్ ట్రాలీ ఆటోను గుర్తించారు. ఈ మేరకు సోదాలు జరప గా 800 కిలోల రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతున్న ట్లు బయటపడింది.తక్కువ ధరకు రేషన్‌కార్డుదారుల వద్ద నుండి కొ నుగోలు చేసి ఎక్కువ మొత్తానికి విక్రయాలు చేసేందుకు బియ్యం సేకరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న డ్రైవర్ రామ్ జీవన్‌సాని (52)తో పాటు రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించే వాజిద్‌పై కేసును నమోదు చేశారు.

## పర్వత్‌నగర్ నుంచి హైటెక్ సిటికి వెళ్ళే వాహనాలకు ప్రయాణం సులభతరం



బ్యాంకు కాలనీ నుంచి చందా నాయక్ తాండాకు వెళ్ళే రహదారిని పరిశీలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు.

**యూసుఫ్‌గూడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** అల్లాపూర్, కైతలాపూర్ ఫ్లైఓవర్ నుంచి పర్వత్‌నగర్ ఆర్ఆర్ఆర్ బార్ మీదుగా మాదాపూర్ హైటెక్ సీటి వైపు వెళ్ళే ప్రధాన రహదారి నిత్యం భారీ రద్దీతో కొనసాగుతుంది. గత అనేక సంవత్సరాలుగా ఈ రహదారి మోకాళ్ళ లోతు గుంతలతో స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఆర్ఆర్ఆర్ బార్ వద్ద నుంచి రహదారి మరమ్మత్తు సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు జరిగే సమయంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాపిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కైతలాపూర్ ఫ్లైవర్ దగ్గర ఉన్న సిగ్నల్‌నుంచి నేరుగా చందానాయక్ తండాకు వెళ్ళే రహదారి ఎన్నో సంవత్సరాలుగా మూత పడి ఉండటంతో ఆ రహదారిని కూడా స్థానికులతో చర్చించి ట్రాఫిక్ పోలీసులు ఆ రోడ్డును ఓపెన్ చేయించడం జరిగింది. వాహనాలను తాండా వైపు మళ్ళించి ట్రాఫిక్‌ను సాఫీగా నిర్వహిస్తున్నారు. ప్రయాణికులకు సులభతరంగా హైటెక్ సీటికి వెళ్ళేందుకు మరో రహదారి అందుబాటులోకి రావడంతో స్థానికులు వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ శ్రీకాంత్, రాములు, ఎస్సై టీవీ రావు, ఎఎస్సై వెంకట్ గౌడ్ స్థానిక నాయకులు పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వయంప్రతిపత్తి ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య సమావేశాలు





భారత స్వయంప్రతిపత్తి ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సమావేశాలు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** భారత స్వయంప్రతిపత్తి ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ రెండు రోజుల సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా ఉన్న స్వయంప్రతిపత్తి సంస్థల ఉద్యోగుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సదస్సు కొనసాగనుంది.సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ తివారీ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ సమావేశాల్లో పలు కీలక అజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న 70వ వార్షికోత్సవ కార్యక్రమాల సమీక్ష నిర్వహించారు. గత ఆరు నెలల్లో రాష్ట్రాల వారీగా చేపట్టిన ఉద్యోగ సంఘాల కార్యకలాపాల నివేదికల పరిశీలించారు. జాతీయ స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య నిర్వహిస్తున్న ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనడంపై దిశానిర్దేశం చేసారు. మహిళా , యువజన సదస్సుల నిర్వహణ, నిధుల సేకరణపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నారు. రాబోయే ఆరు నెలల కాలానికి గాను రాష్ట్రాల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఈ సమావేశంలో ఖరారు చేయనున్నారు. వివిధ రాష్ట్రాల్లోని స్వయంప్రతిపత్తి సంస్థల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాతపూర్వకంగా సేకరించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా తీర్మానాలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఉద్యోగ సంఘాల నేతలు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రామాలయ సమావేశంలో ఎమ్మెల్యే



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** కూకట్‌పల్లిలోని రామాలయంలో ఈనెల 22వ తేదీ నుంచి జరగబోవు ఆంజనేయ, గరుత్మంతుడ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, శాంతిభద్రతలు పరిరక్షణ, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే దేవాలయ అలంకరణ సంబంధించిన ఏర్పాట్లు మొదలగు అన్ని విషయాలపై సమగ్రంగా చర్చించారు. గత 439 ఏళ్లగా చరిత్రగల ఈ ఆలయంలో చరిత్రలో నిలిచిపోయే మహా అద్భుత ఘట్టం ఆంజనేయ, గరుత్మంతుడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భక్తులందరూ విచ్చేసి ఆ సీతారామ చంద్రులు ఆశీర్వాదం పొందాలని కోరారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ తులసి రావు, సూర్యారావు,ఆనందరావు, హిమగిరిరావు, యాదగిరి రావు , నాగరాజు,మాజీ కార్పొరేటర్లు మాధవరం రోజా దేవి పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే : బండి రమేష్



జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పిస్తున్న బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలకు హక్కుల కోసం, విద్య, సామాజిక న్యాయం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని బండి రమేష్ అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ ఆంజనేయనగర్ చౌరస్తాలో శనివారం నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ తూము వినయ్ కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, గోకర్ల లక్ష్మి నారాయణ, బి సి నాయకులు చిలుక ప్రకాష్, నారాయణ, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ బస్తీలో స్వల్ప అగ్ని ప్రమాదం

**ఖైరతాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):** నగరంలోని చింతల్ బస్తి ప్రాంతంలో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న ఓ మూడు అంతస్తుల భవనం మెట్ల కింద షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం.మంటలు వ్యాపించడంతో అప్రమత్తమైన స్థానికులు వెంటనే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకునేలోపు స్థానికులు మంటలను పూర్తిగా ఆర్పివేశారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లైంగిక సేవల కోసం ట్రాన్స్‌జెండర్ దగ్గరికి వెళ్తే..

**- బెదిరించి రూ. 1.50 లక్షలు వసూలు**

**జూబ్లీహిల్స్, ఎప్రిల్ 11, ప్రభాతవార్తః** లైంగిక సేవల కోసం ట్రాన్స్‌జెండర్‌ను ఇంటికి తీసుకెళ్తే బెదిరింపులకు పాల్పడి రూ. 1.50 లక్షలు వసూలు చేసిన ఘటన జూబ్లీహిల్స్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ ఠాణా పరిధిలో నివసించే ఒక వ్యక్తి(44) మార్చి 28న టాస్ పబ్ సమీపంలో గాయత్రి అనే ట్రాన్స్‌జెండర్‌ను కలిశాడు. లైంగిక సేవలు అందించేందుకు రూ. 3500లకు ఒప్పందం చేసుకొని అతని ఇంటికి తీసుకెళ్లాడు. డబ్బులు తీసుకొని తిరిగి వచ్చే సమయంలో ట్రాన్స్‌జెండర్ బెదిరింపులకు దిగింది. తనకు రూ. 2లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇంటి వద్ద గొడవ వద్దనే ఉద్దేశంతో అతను రూ. 1.40లక్షలతోపాటు బంగారు గాజులు ఇచ్చాడు. ట్రాన్స్‌జెండర్ పలుమార్లు బెదిరింపులకు పాల్పడటం, విషయం కుటుంబ సభ్యులకు తెలుస్తుందని అతను భయపడ్డాడు. శనివారం ట్రాన్స్‌జెండర్ మరోసారి అపార్ట్‌మెంట్ వద్దకు రావడంతో సదరు వ్యక్తి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాన్స్‌జెండర్ కోసం గాలిస్తున్నారు.

## మరో రెండు స్పా కేంద్రాలపై కేసులు నమోదు

**జూబ్లీహిల్స్, ఎప్రిల్ 11, ప్రభాతవార్తః** పంజాగుట్ట ఠాణా పరిధిలోని స్పా కేంద్రాలపై పోలీసుల దాడులు కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మరో రెండు స్పా కేంద్రాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. సోమాజీగూడలోని కీర్తిశిఖర అపార్ట్‌మెంట్స్‌లో ఓసియన్ స్పా పేరుతో కొనసాగుతున్న స్పా కేంద్రంపై దాడి చేశారు. స్పా మేనేజర్‌తో పాటు థెరపిస్టులుగా ఉన్న 18 ఏళ్ల యువతితోపాటు 22 ఏళ్ల యువతిపై కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా స్పా కేంద్రం కొనసాగుతున్నట్లు గుర్తించారు. శ్రీనగర్ కాలనీలోని ఆనంద్‌భవన్‌లో కొనసాగుతున్న అరెల్స్ హెల్త్ అండ్ బ్యూటీ స్పాపై పోలీసులు దాడి చేశారు. యజమాని షాలియాన్‌తోపాటు మరో ముగ్గురు థెరపిస్టులను పోలీసులు గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా స్పా కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.


**PUBLIC NOTICE**
**LOSS OF CHEQUE BOOKS**

**NOTICE** is hereby given that the following original **Cheque Books** belonging to my clients have been lost/misplaced and could not be traced despite best efforts. Police Certificates have been obtained from **L.B. Nagar Police Station (Malkajgiri-Commissione rate)** on 09/ Apr /2026. **Name of Holder : 1) Dappu Suresh. 2) Chennuru Krishna Priya. Account Number :** 1) 50100444369897. 2) 6045890156. **Cheque Range :** 1) 000031 to 000055. 2) 000026 to 000050. **Police Cert. No.:** 1) 152008042619493665 80. 2) 152006 04261327258899.

The public is cautioned against dealing with the aforementioned cheques. If found, please return them to the address below or contact the undersigned. My Clients have also requested the Banks for the issuance of duplicate cheque books/closure of the series. **Contact Details:** Address: R/o: 7-2-91, Bairamalguda, Hyderabad, Rangareddy 500102. **Mobile No: 8121090559, 9110557491.**

**Sd/-Tadiboina Vasudeva**
**Yashasri Arun Bhargav**
**Advocate (TS / 1547 / 2021)**
**Office: 3-4-63/19/E, Sri Ramanapuram Colony, Ramanthapur, Uppal, Hyderabad, Telangana. 500039**
**E-Mail: Advocate.Vasudeva.Yashasri@Gmail.com**
**Phone no: +919666321479**

**IN THE COURT OF THE HON'BLE 1 SENIOR CIVIL JUDGE: AT: HYDERABAD**
**O.S.No. 228 OF 2026**

Between:
1. **Palli Bharathi** W/o. Late Palli Govindarajulu Reddy, Aged about 72 years, Occ: Hous wife
2. **Palli Madhusudan Reddy** S/o. Late Palli Govindarajulu Reddy Aged about 57 years, Occ: Business
3. **Koukutla Padma** D/o. Late Palli Govindarajulu Reddy Aged about 56 years, Occ: Housewife
4. **Mekala Shanthi reddy** D/o. Late Palli Govindarajulu Reddy Aged about 54 years, Occ: Housewife

All are R/o.Plot No.99, Nava Nirman Nagar, Road No.71, Behind Jubilee Hills Public School,Jubilee Hills, Hyderabad, Telangana State-500033 **...Plaintiffs**

AND

1 **The M.R.O.** Nampally, Hyderabad
2. **All CONCERNED ...Defendants**

Take notice that the Plaintiffs herein have filed the suit for Declaration to declare the Plaintiffs as legal heirs and successors against the defendant No.2 herein. The above case is posted to **30-04-2026** for your appearance. Hence you are hereby directed to appear before this Hon'ble Court on **30-04-2026 at 10.30 a.m.** personally or through an Advocate, failing which the matter will be decided on merits.

(BY THE ORDER OF THE COURT)

**Sd/- M. Rajesh Reddy**
**B. Padmaja Reddy**
**Advocates**
**Cell: 9441927694**

**IN THE COURT OF THE HON'BLE II ADDL, JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. METROPOLITAN MAGISTRATE AT MEDCHAL**
**O.S. No. 137 OF 2026**

Between:
**Smt. J. Jhansi Lakshmi & Another ...Plaintiffs**

And

1. **The Tahsildar** Bachupally, Medchal - Malkajgiri District
2. **All Concerned ...Defendants**

**PUBLIC NOTICE**

Please take notice that the above named Plaintiffs filed above Suit for declaring them as Legal Heirs of late Sri. VRKV Subbaraju Jampana who died on 07-05-2023 and now the matter is posted for publication seeking any claims or objections from any concerned. Hence, if any person(s) is/are having any claims or objections they can appear before this Hon'ble Court on **20-04-2026 at 10-30 AM,** either in person or through an advocate duly instructed by you, with all relevant evidences, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the Court//

**K. HARI BABU**
**Ms. HARINI**
**ADVOCATES**
MIG-17, Dharmareddy Colony, Phase-I, KPHB, Hyderabad-500072, T.S.
**Cell No. 9948108151**

## న్యూ సైదాబాద్ కాలనీలో నూతన సిసి రోడ్డు నిర్మాణం



సిసి రోడ్డును పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** న్యూ సైదాబాద్ కాలనీలో రోడ్డు నెం.1లో నూతనంగా రూ.12లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కోసం జిహెచ్‌ఎంసి ప్రత్యేక నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. డివిజన్ వాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఉదయ్, బసవేశ్వర్‌రావు, కిషన్, లక్ష్మి, ఫర్హాన్, అనిల్, బిజెపి నాయకులు నవీన్ పటాలే, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నప్రసాద్‌ను పరామర్శించిన కేంద్ర మంత్రి రామ్‌దాస్ అధవాలే



రత్నప్రసాద్‌ను పరామర్శిస్తున్న రామ్‌దాస్ అధవాలే

**హుడాకాంప్లెక్స్ ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహేశ్వరం నియోజకవర్గం, సరూర్‌నగర్ డివిజన్ క్రాంతినగర్‌లో నివాసముంటున్న రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రత్నప్రసాద్‌ను శనివారం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ మంత్రి రామ్‌దాస్ అధవాలే పరామర్శించారు. కొంతకాలం అనారోగ్యానికి గురై కొలుకున్న వై.రత్నప్రసాద్‌ను అయన స్వయంగా కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అయనను కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెన్‌రెడ్డి సురేష్‌రెడ్డి, బేరబాలకిషన్, దేర రాంబాబు, దాసరి బిక్షపతి, వై. శంకర్‌రావు, మాజీ ఎంఇఒ సుమతి, హనుమంత్‌రెడ్డి, ఇ.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యునాని అసుపత్రిలో ఉచిత వైద్యశిభిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**హుడాకాంప్లెక్స్ ఏప్రిల్ 11 , ప్రభాతవార్త :** హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకుని జిపిసి సరూర్ నగర్‌లో శుక్రవారం ఉచిత యునాని శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పలు పరీక్షలు నిర్వహించి స సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుద లక్ష్మీ యునాని వైద్యం గురించి పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు గందు ధనంరెడ్డి, వైస్ ప్రసిడెంట్ మరోజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కనకారావు, కల్చరల్ సెక్రెటరి, రామొగ్గల విజయకుమార్, పాయి కిరణ్, శ్రీనివాస్‌రావు, పద్మ, వైద్యురాలు మధులత, ఫార్మసిస్ట్ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న చిన్నారికి అండగా నిలిచిన యువ నాయకుడు



**తుర్కయంజాల్ ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ బ్రాహ్మణపల్లి పరిధిలో గల జంగయ్యగౌడ్ కుటుంబానికి అండగా వెంకట్ రెడ్డి నిలిచారు. జంగయ్య కూతురు అనూష కాలేయం సమస్యతో బాధపడుతోంది. వైద్యానికి 80 లక్షలు ఖర్చుపడంతో మధ్యతరగతి కుటుంబమైన జంగయ్య కు పెనుబారంగా మారింది. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి విషయం తెలుసుకొని కుటుంబానికి ఆర్థిక సాయం 15 వేల రూపాయలు అందజేశాడు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా జంగయ్య కి అండగా నిలవాలని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో కొంతం యాదిరెడ్డి, విష్ణువర్ధన్ తదితరులు దాడి 11 అడుగులు పాల్గొన్నారు

## విద్యార్థి దశలో కాలం చాలా ముఖ్యమైనది

### : సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి




సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న కళాశాల విద్యార్థినిలు

**మలక్ పేట,ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** విద్యార్థి దశలో కాలం చాలా ముఖ్యమైనదని, కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అనిబిసెంట్ మహిళా డిగ్రీ కళాశాల సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. అనిబిసెంట్ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఫేర్వెల్ పార్టీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు తమ కళాశాలలో సుమారు పదివేల మంది విద్యార్థినిలు పట్టబద్రులయ్యారని వివరించారు. విద్యార్థినిలకు ఆర్థిక స్వాతంత్రం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో అనిబీసెంట్ కళాశాలకు చాలా ప్రాధాన్యత కలిగి ఉందని తెలిపారు. విద్యార్థినిలు ప్రతి ఒక్క విషయంలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఏమరుపాటుగా ఉండకూడదని, అడుగడుగున ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ రాజవల్లి దేవి మాట్లాడుతూ జీవితంలో చదువు చాలా ముఖ్యమైనదని, చదువు మనకు చాలా నేర్పిస్తుందని తెలిపారు. పూర్వ విద్యార్థినిలు ప్రస్తుత విద్యార్థినిలకు సలహాలు, సూచనలు ఇస్తూ వారిని ప్రోత్సహించాలని కోరారు. అనంతరం విద్యార్థినిలు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



చంపాపేట చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు



జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శ్యామ్ రావు, బొట్టు శ్రీనివాస్, ధర్మేందర్, నరసింహ, శ్రీనివాస్ తదితరులు



మన ఆలోచన సాధన సమితి మాస్ ఆధ్వర్యంలో నాగోల్ కేంద్ర కార్యాలయంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కటకం నర్సింగరావు



మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



గణేష్ చౌక్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి



మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, బిజెపి, బిఆర్‌ఎస్ నేతలు



మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



మీర్‌పేట్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న సిద్దాల దశరథ, పల్లె పాండుగౌడ్, దాసరి బాబు తదితరులు



బాలాపూర్ చౌరస్తాలో పూలే జయంతిలో పాల్గొన్న బిజెపి మాజీ కార్పొరేటర్లు పనునూరి బిక్షపతిచారి, కరుణానిధి, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఇంద్రావత్ రవినాయక్, విజయలక్ష్మి రాజు తదితరులు



బాలాపూర్‌లో పూలేకి నివాళులర్పిస్తున్న బిజెపి కో-ఆపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొలను శంకర్‌రెడ్డి : చిత్రంలో గడ్డం వెంకటేష్, జోరల ప్రభాకర్, అనితా ప్రభాకర్, చిత్రం శ్రీనివాస్, అంజ బాలరాజ్, దొడ్డి శ్రీశైలం తదితరులు



మహనీయుల బాలాపూర్ చౌరస్తాలో పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా సంఘాల నేతలు బొర్ర రవికుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, భీమేష్, రెడ్యా నాయక్ తదితరులు



శ్రీరామకృష్ణా పురంకాలనీ చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గణేష్‌నేత, ఉపేందర్‌రెడ్డి

## బడంగ్‌పేట్ అవినీతి అంశం అసెంబ్లీలో ప్రస్తావించే విధంగా ప్రయత్నిస్తాం

**-జరిగిన కోట్లాది రూపాయల అవినీతిపై సిఎం స్పందించాలి**
**-అధికారులను సస్పెండ్ చేస్తే సరిపోదు వెనుక ఉన్న వారి గుట్టురట్టు చేయాలి**
**-బడంగ్‌పేట్‌లో గడపగడపకు వెళ్ళి అవినీతిపై ప్రచారం చేస్తాం : బిజెపి**



మాట్లాడుతున్న చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి: పక్కన రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, నడికుడ యాదగిరి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బంగారు అనితారాణి, గౌర రమాదేవి, రామిడి శూరకర్ణారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే సంచలనంగా మారిన బడంగ్‌పేట్‌లో జరిగిన కోట్లాది రూపాయల అవినీతి అంశంపై తెలంగాణ బిజెపి పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ద్వారా అసెంబ్లీలో చర్చ లేవనెత్తే విధంగా ప్రయత్నిస్తామని బిజెపి నేతలు వెల్లడించారు. శనివారం నాదర్‌గుల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నేత, బడంగ్‌పేట్ మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పార్టీ ఓబిసి సెల్ రాష్ట్ర నేత నడికుడ యాదగిరి, బడంగ్‌పేట్ సెక్టార్-1 పార్టీ అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర ఇసి మెంబర్ రామిడి శూరకర్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ బడంగ్‌పేట్‌లో ప్రచారం జరిగిన 122 కోట్లు, 150 కోట్ల కంటే ఎక్కువ మొత్తంలోనే అవినీతి జరిగిందని అన్నారు. అక్రమ పర్మిషన్లు, అక్రమ లేఔట్లు, ప్రభుత్వ స్థలాల కబ్జాలు, వేల గజాల పార్కు స్థలాల అన్యాక్రాంతం .. ఇంకా అనేక అంశాలలో విచ్చలవిడిగా జరిగిన అవినీతి బయటకు వస్తే వందల కోట్లే ఉంటుందని అన్నారు. జరిగిన అవినీతి విషయంలో కేవలం అధికారులను సస్పెండ్ చేస్తే సరిపోదనీ దాని వెనుక ఉన్న వారి గుట్టు బయట పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జ్యుడిషియల్ విచారణ లేదా ఏకంగా సిబిఐ ఎంక్వయిరీ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. బడంగ్‌పేట్ అవినీతిపై మున్సిపల్ శాఖ చూసే సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇంఛార్జి శ్రీధర్‌బాబు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కెఎల్‌ఆర్, స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి స్పందించాలని వారన్నారు. వీరి నుండి ఎలాంటి స్పందన లేకుండా బిజెపి ఆధ్వర్యంలో ప్రజల్లోకి వెళ్ళి గడప గడపకు తిరిగి కరపత్రాలు ద్వారా ప్రచారం చేస్తామని వారు స్పష్టం చేశారు. అదే విధంగా అసెంబ్లీలో బడంగ్‌పేట్ అవినీతి ప్రస్తావనకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తామని వారు పేర్కొన్నారు. బడంగ్‌పేట్‌లో జరిగిన అవినీతిపై మేయర్, డిప్యూటీ మేయర్, బిఆర్‌ఎస్ కార్పొరేటర్లదే బాధ్యత అని వారు వెల్లడించారు. పారిజాతను మేయర్‌ను, ఇబ్రాం శేఖర్‌ను డిప్యూటీ మేయర్‌ను చేసిందే బిఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లని వారన్నారు. అవినీతి విషయంలో వివరణ ఇచ్చిన ప్రెస్ మీట్‌లో పారిజాత కన్నీరు కార్చినంత మాత్రాన ప్రజల్లో సానుభూతి రాదని వారు స్పష్టం చేశారు. అవినీతిని వెలికి తీసిన బిజెపిపై అసహనంతో ఆమె వివిధ రకాల హావభావాలతో ఆగ్రహం, అవహేళన, వ్యంగంగా మాట్లాడిన విషయాన్ని వారు ప్రస్తావించారు. బడంగ్‌పేట్‌లో జరిగిన భారీ అవినీతి వెనుక ఉన్న షాడో ఎవరో బయట పెడతామని వారు స్పష్టం చేశారు. సాక్షాత్తు కార్పొరేషన్ ఆఫీస్‌లోనే కూర్చొని అనధికార ఎజెండాలతో అవినీతికి తెరలేపారని వారు వెల్లడించారు. ఏ మాత్రం అనుభవం లేని కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయల వర్కులు, బిల్లులు వచ్చేలా చేశారని వారు ఆరోపించారు. సస్పెండ్ అయిన కమీషనర్/డిసి సరస్వతి, కమీషనర్ రఘు, డిఇఇలు యాదయ్య, జ్యోతిరెడ్డి, వెంకన్న, సానిటరీ ఇన్స్‌పెక్టర్ యాదగిరి, మేనేజర్/ఎఎంసి శ్రీధర్‌రెడ్డి ఎవరి పాలనలో పని చేశారని వారు ప్రశ్నించారు. మాజీ మేయర్ అన్నట్లుగా బిజెపికి ఉనికి చాటుకోవాల్సిన అవసరం లేదనీ గడచిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వారి స్వగ్రామం బాలాపూర్‌తో పాటు అన్ని ప్రాంతాల్లో తమ పార్టీ కాంగ్రెస్ కంటే అత్యధిక ఓట్లు సాధించిన సంగతిని వారు గుర్తు చేశారు. బడంగ్‌పేట్‌లో జరిగిన అవినీతికి సంబంధించిన నిజాలు నిగ్గు తేలేవరకు అదే విధంగా ప్రజాధనమైన కోట్లాది రూపాయల అవినీతి సొమ్ము రికవరీ అయ్యే విధంగా పోరాటాలు చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు బంగారు అనితారాణి ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, భాగ్యనగర్ సొసైటి మాజీ ఛైర్మన్ పెత్తుల్ల పుల్లారెడ్డి, పార్టీ నాయకులు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, రేసు నర్సింహారెడ్డి, మర్రి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి : ముత్తినేని వీరయ్య



దివ్యాంగులతో సమావేశాన్ని నిర్వహిస్తున్న వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తునేని వీరయ్య

**మలక్ పేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నమని వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. మలక్ పేట నల్గొండ చౌరస్తాలోని తెలంగాణ వికలాంగుల రాష్ట్ర కార్యాలయంలో పలు సమస్యలపై చైర్మన్ ను కలవడానికి విచ్చేసిన పలువురు దివ్యాంగులతో వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య సమావేశమై సానుకూలంగా స్పందించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వికలాంగుడి సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారాం కోసం కృషి చేస్తున్నమని తెలిపారు. వికలాంగుల కార్పోరేషన్ కార్యాలయంలో నెలలో మొదటి బుధవారం, మూడవ బుధవారాలలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వికలాంగుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నమని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పర్యటిస్తూ వికలాంగుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగుల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని వివరించారు. దివ్యాంగుల సంక్షేమమే తమ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం



కాప్రా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతున్న దృశ్యం

**కుషాయిగూడ, ఏప్రిల్ 11,ప్రభాతవార్త**

కాప్రా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా గ్రామంలో 300 సంవత్సరాల చరిత్ర గల కాప్రా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ( వీసాల స్వామి) గా పేరు ఉంది నా ఆలయంలో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించారు. శనివారం ఉదయం సుప్రభాత సేవ వేద పారాయణం బాల భోగం నివేదన శాంతి పాఠం యాగశాల ఆరాధనలు శ్రీ లక్ష్మీ సుదర్శన హవనం అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం నవగ్రహ రుద్రహవ్వనం నిత్య పూర్ణాహుతి అన్న వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈనెల 12 ఆదివారం చండీ హవనం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శివమామేశ్వర స్వామి శ్రీ భువనేశ్వర్ దేవి వాళ్లకు శతకలశాభిషేకం లతోపాటు జయ విజయ ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు పొట్టు బాబురావు పడమటి మల్లారెడ్డి నరేందర్ గౌడ్‌పేర్కొన్నారు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త అంజిరెడ్డి, కే సీతారాం రెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షులు జ్యోతిర్మయాచారి లను ఈ సందర్భంగా ఆశీర్వచన సత్కారం చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు రవి మూర్తి శర్మ సమక్షంలో జరిగిన ఈ కళ్యాణ మహోత్సవంలో దేవాదాయ శాఖ ఆలయ కమిటీ ఓ కృష్ణమాచార్యులు, శ్రీనివాస్, కాలే కమిటీ సభ్యులు ఊర్ల శ్రీధర్ రెడ్డి గుడి సత్యనారాయణ పబ్బతి నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి జన జాగరణ జాతర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, కటకం నర్సింగరావు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఈనెల 19వ తేదీ ఆదివారం నిర్వహించే బీసీ జన జాగరణ జాతర పోస్టర్, బ్యానర్, ఆహ్వాన పత్రికను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్‌రావు శనివారం ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రిక మరియు గోడపోస్టర్, బ్యానర్‌ని ఆవిష్కరించారు. ఏప్రిల్ 19 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు నాంపల్లిఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే జన జాగరణ జాతర కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు సహాయ సహకారాలు కావాలని మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్‌రావు కోరారు. అందుకు స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ జనజాగరణ జాతర కార్యక్రమానికి తన పూర్తిమద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవూర బ్రహ్మయ్య, నవీన్, నర్సింగ్, కృష్ణ, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పూజలు



**వనస్థలిపురం.ఏప్రిల్.11.ప్రభాతవార్త.**

బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో నూతన సీసీ రోడ్ల శంకుస్థాపన మరియు ఎస్.కె.డి.నగర్‌లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి చతుర్దశ బ్రహ్మోత్సవాల్లో అతిధిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి మరియు భారస పార్టీ సీనియర్ నాయకులు,ఉద్యమకారులు, కార్యకర్తలు, మహిళలు, సంక్షేమ సంఘాల నాయకులు,కార్యవర్గ సభ్యులు,దేవాలయం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువు సుందరీకరణకు చర్యలు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఉప్పల్ నల్ల చెరువును సందర్శించి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** ఉప్పల్ నల్ల చెరువు సుందరీకరణకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ నల్ల చెరువు సుందరీకరణ పనులను పలువురు బిఆర్‌ఎస్ పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నల్ల చెరువును తెల్ల చెరువుగా మార్చిన ఘనత తనదే అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సహకారం మరువలేనిదన్నారు. నల్ల చెరువు పునరుద్ధరణ, శుభ్రత, సుందరీకరణ కార్యక్రమాల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన చెరువును నేడు అందమైన తెల్ల చెరువుగా మార్చామని తెలిపారు. చెరువు పరిసరాల్లో మురుగు తొలగింపు, నీటి శుద్ధి, బండ్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్‌లు, లైటింగ్, పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సహకారంతో ఉప్పల్ చెరువును మరో ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కుటుంబాలతో కలిసి సందర్శించేందుకు అనువుగా పార్కులు, విశ్రాంతి స్థలాలు, పిల్లల ఆట స్థలాలు, ఆకర్షణీయమైన లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా చెరువుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, చెరువులను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన సూచించారు. భవిష్యత్ తరాలకు మంచిన పర్యావరణాన్ని అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు పూదూరి జితేందర్‌రెడ్డి, అకుల మహేందర్, అన్న బాలకృష్ణ, పిల్లి నాగరాజు, మేకల మధుసూదన్ రెడ్డి, నిరంజన్‌చారి, పంగ రాజేశ్వర్ రెడ్డి, పంగ మహేందర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, శ్రీనివాస్, చింతల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## సివరేజీ లైన్లపై నిర్మాణాలు తొలగించాలి : బన్నాల గీత

**ఉప్పల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ మల్లికార్జుననగర్ కాలనీలో శనివారం మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చిలుకానగర్ మల్లికార్జున నగర్, చిలుకా నగర్ గుట్టపై నుండి వచ్చే సీవరేజ్ నీరు అవుట్ లెట్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షపు నీరు, మురుగునీరు చుట్టుపక్కల ప్రాంతాలలో రోడ్లపై నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. కొద్ది రోజుల క్రితం జలమండలి అధికారులను కలిసి ఫిర్యాదు చేయడంతో స్పందించిన జిఎం సంతోష్ , డిజిఎం సుప్రియ, మేనేజర్ కిష్టయ్య తదితరులు పర్యటించారని తెలిపారు. డ్రైనేజీ నీరు నాలాలోకి వెళ్లే విధంగా చూడాలని, అదేవిధంగా ట్రంక్ లైన్ పై ఉన్న కబ్జాలు చేసి నిర్మాణాలను వెంటనే తొలగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీనర్సింహా స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సామ రంగారెడ్డి,మాజీ కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

**వనస్థలిపురం. ఏప్రిల్.11.ప్రభాతవార్త.**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ నగర్ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయంలో జరుగుతున్న 14వ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి , బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్‌ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సోమిరెడ్డి,కాలనీ కన్వీనర్ పుల్లారెడ్డి,గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పొనుగోటి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు పాపారావు,వెంకట రమణ, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం వైస్ చైర్మన్లు ఇందిరా రెడ్డి, రమారెడ్డి, వెంకట్రావు, నారాయణ,గోపాల్ రావు, కాంతారావు,కాలనీ సభ్యులు మంద ప్రభాకర్ యాదవ్, సుభాష్ గారు శ్రీనివాసరెడ్డి .ప్రవీణ్ గౌడ్, కృష్ణ,రమేష్ బాబు మరియు బి.యన్.రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పోచమ్మ దేవి ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు ధనరాజ్, నవీన్, వికాస్, కాశిరెడ్డి మరియు పార్టీ నాయకులు కృష్ణారెడ్డి,డివిజన్ ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, పవన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ ఉన్నారు.

## డ్రైనేజీ అవుట్ లెట్ సమస్య పరిష్కరించాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ప్రగతినగర్ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జలమండలి జిఎం సంతోష్ తదితరులు

**రామంతాపూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** రామంతాపూర్ ప్రగతినగర్ కాలనీలో డ్రైనేజీ అవుట్ లెట్ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బిఆర్‌ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ప్రగతినగర్‌లో జలమండలి జిఎం సంతోష్‌కుమార్, పలువురు కాలనీ నేతలతో కలిసి పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ అవుట్‌లెట్ సరిగ్గా లేదని, దీంతో డ్రైనేజీ సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాలనీలో స్ట్రామ్ వాటర్, కమ్యూనిటిహాల్ అధనపు అంతస్తు నిర్మాణం, సిసి రోడ్డు పనుల గురించి విన్నవించారని తెలిపారు. సంబంధిత జిహెచ్‌ఎంసి అధికారులతో మాట్లాడి సాధ్యమైనత త్వరగా పనులను ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నేతలు బి.వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ,బుచ్చిరెడ్డి, సత్యం ,శివ ,మురళి మనోహర్ ,నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి ,చంద్రా రెడ్డి ,రాజగోపాల్ ,శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, బిఆర్‌ఎస్ పార్టీ నేతలు గంధం నాగేశ్వరావు, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, సూరం శంకర్, చాంద్ పాషా, శ్రీకాంత్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, బోసాని పవన్‌కుమార్, లక్ష్మి, మనీష్, మహేందర్, ఆలే రమేష్, జాన్, ఆనంద్, రవి, సురేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.